క్లుప్తంగా

ఆర్టీసీ బస్టాండులో లక్కీ డ్రా



ఆర్టీసీ బస్టాండులో లాటరీ తీస్తున్న బాలుడు

లేపాక్షి: స్థానిక ఆర్టీసీ బస్టాండులో శనివారం ఉదయం లక్కీ డ్రా తీసినట్లు హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్న, స్థానిక ఆర్టీసీ కంట్రోలర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూపురం–కొడికొండ చెక్‌పోస్టుకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో గిఫ్ట్ బాక్స్‌లు ఏర్పాటు చేశామన్నారు. అయితే ప్రయాణికులు బాక్సులో వేసిన టికెట్లు మీద వున్న అడ్రస్‌లు ఆధారంగా ప్రతి నెల లక్కీ డ్రా తీయడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి సుమ, రెండవ బహుమతి వెంకటేష్, మూడవ బహుమతి లావణ్య దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. లాటరీలో ఎంపికైన వారు బహుమతుల కోసం 7382863007, 73828661308 నంబర్లకు సంప్రదించాలన్నారు.

మహిళ అదృశ్యం



కుమారి

పెనుకొండ రూరల్: మండలంలోని గొందిపల్లికి గ్రామానికి చెందిన బోయ కుమారి అనే మహిళ అదృశ్యమైనట్లు భర్త రాము శనివారం కియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివరాలు.. మూడు రోజుల క్రితం బోయ కుమారి పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వస్తానంటూ భర్తకు చెప్పి వెళ్లింది. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. భర్త రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు.

లోకేష్‌కు జిల్లా వాల్మీకి పురస్కారం



రాష్ట్ర హోంశాఖ మంత్రి పరమేశ్వర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న వాల్మీకులు

పావగడ: తాలూకాలోని దేవలకెరె గ్రామానికి చెందిన వాల్మీకి జాగృతి వేదిక అధ్యక్షుడు లోకేశ్ పాళేగార్ ప్రతిష్టాత్మకమైన జిల్లా వాల్మీకి పురస్కారం అందుకున్నారు. శనివారం తుమకూరులోని వాల్మీకి సముదాయ భవనంలో జిల్లా పాలనా విభాగం, ఎస్టీ వర్గాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ చేస్తున్న మొత్తం 6 మందికి రాష్ట్ర హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ జిల్లా వాల్మీకి పురస్కారాలను ప్రదానం చేశారు. లోకేశ్ పాళేగార్ పురస్కారం అందుకోవడంతో స్థానిక నిడుగల్ వాల్మీకి ఆశ్రమాధిపతి సంజయ కుమార స్వామి తదితర వాల్మీకి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ యాచకుడి మృతి



యాచకుడి మృతదేహం

పెనుకొండ రూరల్: పెనుకొండ 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో అమ్మవారిపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యాచకుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. పెనుకొండలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడు శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు.

సత్రం భూమిలోకి ప్రవేశిస్తే చర్యలు

పెనుకొండ: పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారిలోని హనుమయ్య సత్రం దేవాదాయ శాఖకు చెందినది అని దేవదాయ శాఖ ఈఓ నాగేంద్రుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వే నెంబర్ 460–2బీలో 0.80 సెంట్ల భూమి హనుమయ్య సత్రానికి సంబంధించినదన్నారు. భూమికి సంబంధించి వ్యాజ్యం నడుస్తోందన్నారు. సత్రం భూమిలోకి ఎవ్వరూ ప్రవేశించరాదన్నారు. ఎవరైనా దురాక్రమణ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

10న చెకుముకి టాలెంట్ టెస్ట్



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జేవీవీ తాలుకా అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లోన్ని అన్ని ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు టెస్ట్ నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ మురళీమోహన్, జేవీవీ నాయకులు వెంకటరామిరెడ్డి, చైతన్య గంగిరెడ్డి, బాలగంగాధర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి



సోమందేపల్లి: వాల్మీకి జయంతికి హాజరైన ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు



మడకశిరలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



హిందూపురం పట్టణం బోయపేటలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక

మడకశిరరూరల్: వాల్మీకి మహర్షి నేటి యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి జయంతి జరుపుకున్నారు. వాల్మీకి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా జరిపించడం శుభపరిణామమన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. పురవీధుల్లో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు కృష్ణమూర్తి, ఎంపీపీ కవిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరిగి: రామాయణ రచయిత వాల్మీకి మహర్షి మహోన్నతమైన వ్యక్తి అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. మండలంలోని విట్టాపల్లిలో శనివారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పక్షపాతన్నారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అనేక విధాలుగా అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు ప్రభాకర్, మాజీ కన్వీనర్ జయరాం, నాయకులు బాబు, బుడేన్, శ్రీరామరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సర్పంచ్ నాగమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: వైఎస్సార్‌సీపీ హయాంలో వాల్మీకులకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. వాల్మీకి మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మహిళలు జ్యోతులు ఊరేగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీపీ గంగమ్మ, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం, వాల్మీకి సంఘం నాయకులు లక్ష్మి నరసప్ప, నరసింహ మూర్తి, శ్రీరాములు, మల్లికార్జున, వేణు, వెంకటేష్, హనుమంతు, శ్రీనివాసులు, చంద్ర డి.వి. నాగభూషణం, ఆది తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: మహనీయుడు, ఆదికవి మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవాళికి మార్గనిర్దేశమని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ అన్నారు. శనివారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని ఓల్డ్ చెక్‌పోస్టులోని వాల్మీకి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయణాన్ని నేడు ప్రతి ఒక్కరూ అనుసరించేలా రచించారన్నారు. అధర్మం నుంచి ధర్మం వైపు, అసత్యం నుంచి సత్యసంధత వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి ఆశయమన్నారు. అందుకే మానవుడి జీవితాన్ని సుఖమయం, ఆదర్శవంతం చేసే కుటుంబ, రాజకీయ ధర్మాలను ఎన్నింటినో రామాయణంలో పొందుపరిచారని గుర్తు చేశారు.

పావగడ: మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేశ్ కొనియాడారు. స్థానిక తాలూకా కార్యాలయంలో తహసీల్దార్ వరదరాజు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి అధికారికంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ జానకి రాం, బీఈఓ ఇంద్రాణి, ప్రిన్సిపాల్ మారెప్ప, సీఐలు సురేశ్, గిరీశ్ తదితర వాల్మీకి నాయకుడు డాక్టర్ ఓంకార్ నాయక పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలో గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మల్లికార్జున వైఎస్సార్‌సీపీ నాయకులు సోముశేఖర్, హరి, నరేంద్ర, అంజనేయులు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలో శనివారం వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గోరంట్ల: మండల కేంద్రంలో వాల్మీకి రిజర్వేషన్ పోరాటసమితి ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సర్కిల్ వద్ద వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్, అనపూర్ణ హోటల్ ఆదినారాయణ, మోహన్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

లేపాక్షి: మండలంలోని లేపాక్షి, కల్లూరు, కొండూరు, కోడిపల్లి, మానేపల్లి, శిరివరం తదితర గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతిజరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, నాయకులు చలపతి, నరసప్ప, నిస్సార్, అంజినప్ప, వెంకటేశులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మెళవాయి, కదిరేపల్లి, జక్కేపల్లి, ఏఆర్ రొప్పం, కల్లుమర్రి గ్రామాల్లో వాల్మీకి జయంతి సందర్భంగా మహిళలు జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. మడకశిర పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పుట్టకామప్ప, న్యాయవాది భాస్కర్ పాల్గొన్నారు.

పెనుకొండ: స్థానిక బోయగేరిలో వాల్మీకి విగ్రహానికి నగర పంచాయతీ వైస్ చైర్మన్ బోయ సునిల్, బోయ నరసింహ, బోయ బాబు, శ్యాపురం లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించారు.మిట్టాంజనేయస్వామి దేవాలయం వద్ద మిట్టాంజనేయస్వామి డెవలప్‌మెంట్ ట్రస్ట్ చైర్మన్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రవూఫ్, కోనాపురం నారాయణస్వామి, బావిరెడ్డి తదితరులు వాల్మీకి విగ్రహానికి నివాళులర్పించారు.

అమరాపురం: మండలంలో వాల్మీకి మహర్షి జయంతిని బోయ, వాల్మీకి కులస్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కెంకెర గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మహిళలు, కలశాలతో ఊరేగింపు చేపట్టారు. వాల్మీకి చిత్రపటానికి ఎంపీపీ ఈరన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వేడుకగా జ్యోతుల ఊరేగింపు

హిందూపురం/హిందూపురం టౌన్: వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని నియోజవకర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. శనివారం బోయపేటలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వాల్మీకి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతి రెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఎంహెచ్ రామాంజి తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జ్యోతులు సమర్పించిన 500 మంది మహిళలకు చైర్‌పర్సన్ ఇంద్రజ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు వాల్మీకి లోకేష్, బీబ్లాక్ కన్వీనర్ నరేష్, వాల్మీకి నాయకులు ఆదినారాయణ, రామకృష్ణ, శ్రీనివాసులు, చిరు, ప్రసాద్, సూగురు రమేష్, మాజీ కౌన్సిలర్ మూర్తి, నాయకులు ముద్దు రంగప్ప, మండల కన్వీనర్ రాము, ఖలీల్, నౌషాద్ పాల్గొన్నారు.



అమరాపురంలో జ్యోతుల ప్రదర్శన



పెనుకొండలో..



హిందూపురంలో వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్



హిందూపురంలో చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మధుమతిరెడ్డి



పరిగి మండలం ఊటుకూరులో జ్యోతులు మోస్తున్న మహిళలు



లేపాక్షి మండల కేంద్రంలో..



పావగడలో వాల్మీకి చిత్రపటానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, అధికారులు



గోరంట్లలో వాల్మీకి విగ్రహానికి నివాళి



చిలమత్తూరు గ్రంథాలయంలో..

‘జగనన్న ఆరోగ్య సురక్ష’కు స్పందన



గుడిబండ మండలం గుణేమెరుబాగుల్‌లో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం మండలం కిరెకెర పంచాయతీలో హెల్త్‌కిట్లు అందజేస్తున్న సమన్వయకర్త దీపిక

గుడిబండ: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు కొండంత భరోసా కల్పించాయని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. శనివారం గుణేమెరుబాగుల్ గ్రామంలో వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు ఎలా అందిస్తున్నారని ఆరా తీశారు. కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారని ప్రజలు సమాధానమిచ్చారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిహార ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పైసా ఖర్చు లేకుండా వైద్య చికిత్సలతో మందులు, కళ్లద్దాలు అందజేస్తామన్నారు. మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు పాండు, పార్టీ వివిధ కమిటీల సభ్యులు నాగరాజుగుప్తా, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజనాయక్, కార్యదర్శి ఖలందర్, డాక్టర్లు భారతి, శాంతి,చక్రకుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. శనివారం మండల పరిధిలోని కిరికెర పంచాయతీలో సర్పంచ్ సౌభాగ్యమ్మ, ఎంపీడీఏ నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం చేసి, చీరలు, పండ్లు, అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, జెడ్పీటీసీ నాగభూషణప్ప, ఎంపీటీసీలు ధనుంజయరెడ్డి, కవిత, సర్పంచులు ఆనంద్, దేవరాజు, రమేష్, ఉపసర్పంచ్ నరేంద్ర, జేసీఎస్ కన్వీనర్లు గిరి, శ్రీరాంరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



2వ వార్డు చౌడేశ్వరీ కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. శనివారం మండలంలోని చలివెందుల పంచాయతీ మీనకుంటపల్లిలో సర్పంచ్ ఉపేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగున్నర ఏళ్లలో జగనన్న అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అంతకుముందు ప్రతి గడపలో ప్రజలు సమన్వయకర్త దీపికకు హారతులు పట్టి స్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలి

హిందూపురంలో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఓట్లు వేయించుకుని ప్రజలకు కనిపించకుండా షూటింగ్, రాజధానులకు పరిమితం అయ్యే నాయకులం కాదన్నారు. నిరంతరం స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. మినకుంటపల్లిలో బాబన్న గారి నరసన్న కుటుంబానికి పథకాల ద్వారా రూ. 4.27 లక్షల లబ్ధి చేకూరిందని ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, ఉప సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మండల కన్వీనర్ రాము, జేసీఎస్ కన్వీనర్ గిరి, పంచాయతీ పార్టీ నాయకులు మహేంద్రరెడ్డి, నాగభూషణరెడ్డి, నరేష్‌గౌడ్, అజష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాబురెడ్డి, రామప్ప, రమణ రెడ్డి, బాబుల్లి, పృథ్వీ, వినోద్, హరికృష్ణ, నాగిరెడ్డి, ఖాజా, శివరెడ్డి, కృష్ణారెడ్డి, కిష్టప్ప, గంగాధర్ మండల నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం: అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక అన్నారు. పట్టణంలోని 2వ వార్డు చౌడేశ్వరీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త టీఎస్ దీపిక ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల బుక్‌లెట్లను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామచంద్ర, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరమణ, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు బాలసుబ్రహ్మణ్యం, వాణి, కౌన్సిలర్లు శివ, ఆసీఫ్, పార్వతీ, సునీత, రేష్మా, ఫారూక్, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణుగోపాల్, డిష్ నాగరాజు, కిరోసిన్ బాబు, వెంకటేష్‌రెడ్డి, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిరరూరల్: మండలాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలి. ఇందుకు పూర్తి సాహకారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే 2019 నుంచి మడకశిర మండలంలోని చెరువులను కృష్ణాజలాలతో నింపామన్నారు. బోరు బావుల కింద విస్తారంగా పంటలు సాగు చేసే అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేన్నారు. తర్వలోనే మడకశిర నుంచి అమరాపురం మండలానికి కృష్ణాజలాలు అందిస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించి లబ్ధి చేకూర్చామన్నారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసి వర్షభావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో రెండో విడత నాడు–నేడు పనులను తర్వతిగతిన పూర్తి చేయాలన్నారు. హరేసముద్రం బీసీ కాలనీకి భూ సేకరణ చేసి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. అదే విధంగా 8,816 పక్కా గృహాల మంజూరుకు హౌసింగ్ శాఖ వారు ప్రతిపాదనలు పంపారన్నారు. మంజూరైన వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. విధులకు సక్రమంగా హాజరు కాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓతో పాటు పలు శాఖ అధికారులు హాజరుకాకపోవడంతో మండిపడ్డారు. తాగునీరు సరఫరాతో పాటు ప్రజా సమస్యలకు పరిష్కర మార్గం చూపుతామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శ్రీరామరెడ్డి, మూర్తి, తహసీల్దార్ ముర్షావలి, ఈఓఆర్డీ శైలజ, ఏఓ ఆరాధ్య, డీఈలు రంగనాయకులు, నాయక్, సర్పంచులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

గుడిబండ: పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా గుడిబండ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం మడకశిర సీఐ సురేష్ బాబు బహుమతులు ప్రదానం చేశారు. క్రికెట్‌లో ప్రథమ బహుమతి మడకశిర, ద్వితీయ బహుమతి ఫళారం, తృతీయ బహుమతి మద్దనకుంట, వాలీబాల్ ప్రథమ బహుమతి అగళి–బి, ద్వితీయ బహుమతి అగళి–ఏ, తృతీయ బహుమతి ఎస్.రాయాపురం, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి గురుకుల కళాశాల గుడిబండ జట్టుకు ట్రోఫీలతో పాటు నగదు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3000, తృతీయ బహుమతి రూ.2000 అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మునిప్రతాప్, ఏఎస్‌ఐ చంద్రశేఖర్, పీడీ సాయి కృష్ణ, పీఈటీ అజార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అర్హులకు పథకాలు అందించాలి

రొళ్ల: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్లు సక్రమంగా అందించాలని మండల కన్వీనర్ నరసింహరెడ్డి కోరారు. శనివారం సాయంత్రం హొట్టిబెట్ట సచివాలయంలో జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర ఆధ్వర్యంలో గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను లబ్ధి చేకూర్చాలన్నారు. సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

రికార్డుల తనిఖీ

పెనుకొండ: పట్టణంలోని కోర్టులో శనివారం హిందూపురం 2వ అదనపు జిల్లా జడ్జి శైలజ రికార్డులను పరిశీలించారు. అనంతరం పెనుకొండ జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసల సయ్యద్‌తో కలసి బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కోర్టుల్లో సౌకర్యాలు, కేసులు విచారణ తదితర అంశాలపై చర్చించారు. బార్ అసోసియేషన్ హాల్‌లో సౌకర్యాలు పరిశీలించి న్యాయవాదులను అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్‌నాయక్, శ్రీనివాసులు, నాగార్జున, నాగిరెడ్డి, జావిద్, విక్రాంత్‌నాయక్, జయకళ, గూండాచారి పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించాలి

రొళ్ల: మండలంలోని దొడ్డేరి పంచాయతీ పరిధిలోని రంగనపల్లి చింత తోపులో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్ హసీనా సుల్తానాను జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు శనివారం కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఈఈ సుబ్రమణ్యప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రాజేంద్రబాబు మృతి

అమరాపురం: మండలంలోని హలుకూరు గ్రామానికి చెందిన సీసీ రాజేంద్రబాబు (52) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని కుటుంబ సభ్యులను ఓదార్చారు. డ్వామా పీడీ నరసయ్య, ఏపీఎం తిప్పన్న తదితరులు రాజేంద్రబాబు మృతదేహానికి నివాళులర్పించారు.

వ్యక్తికి గాయాలు

పెనుకొండ రూరల్: మండలంలోని నాగలూరు గ్రామంలో శనివారం పంట నూర్పిడి యంత్రం వద్ద పనులు చేస్తుండగా రైతు తిమ్మప్ప గాయపడ్డాడు. వెంటనే అతడ్ని చికిత్స నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కరాటేలో ‘పురం’ విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలోని ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన కరాటే పోటీల్లో హిందూపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కరాటే అండర్–14, 17, 19 కేటగిరీల్లో ఎల్ఆర్‌జీ పాఠశాలకు చెందిన విద్యార్థులు నిరీక్ష, కార్తీక్‌లు గోల్డ్ మెడల్, సాబిర్, సాహిత్య, హిమశ్రీలు సిల్వర్ మెడల్, చంద్ర కిశోర్, రుచిత బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

ఓబుళాపురం సమీపంలో చిరుత



పొలంలో కనిపించిన చిరుత

బత్తలపల్లి: మండలంలోని ఓబుళాపురం గ్రామ సమీపంలో శనివారం రాత్రి స్థానికులకు చిరుత కనిపించింది. కియాలో పనిచేస్తున్న గ్రామానికి చెందిన కొందరు యువకులు శుక్రవారం బైక్‌పై వెళ్తుండగా చిరుతపులి కనిపించింది. శనివారం రాత్రి ఆ ప్రాంతానికి వెళ్లి మరోమారు పరిశీలించగా పొలాల్లో సంచరిస్తున్న చిరుత కనిపించింది. దీంతో సెల్‌ఫోన్లలో ఆ దృశ్యాన్ని బంధించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు స్పందించి బోను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.